

2లో

కవయిత్రి మొల్ల విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే సతీమణి వసంతమ్మ


RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

మార్చి : 14 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 61


# మత సామరస్యం పాటిస్తూ సంతోషకర వాతావరణంలో హెూళి పండగ జరుపుకోవాలి




- హెూలీ పండగ రోజు సంప్రదాయ రంగులు ఉపయోగం ఆరోగ్యకరం
- ఎదుటి వారి మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించొద్దు.. మహిళల పట్ల మర్యాదగా ఉండాలి
- రెచ్చ గొట్టే వ్యాఖ్యలు చేయడం లేదా ఏవేని సమస్యలకు కారణమైతే చట్టపరమైన చర్యలు తప్పవు
- జిల్లా ఎస్పీ దామోదర్

(అగ్ని ప్రతినిధి, ఒంగోలు)

ప్రకాశం జిల్లా ప్రజలకి జిల్లా ఎస్పీ దామోదర్ హెూళీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ మత సామరస్యం పాటిస్తూ సంతోషకర వాతావరణంలో హెూళి పండగ జరుపుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించ కుండా, ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించకుండా ఇబ్బంది కలిగించకుం డా పండుగ జరుపు కోవాలన్నారు. సంప్రదాయ పండుగలు ఏవైనా ప్రజలు కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలి అన్నారు. జిల్లాలోని ముఖ్యమైన పట్టణాలు, ప్రదేశాలు,కాలనీ లు, రహదారులపై సిసి కెమెరాలు ఉండటంతో పాటు డ్రోన్ కెమెరాల నిఘా ఉన్నదని, వాహనాల తనిఖీలు నిర్వహి స్తామని, మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని ఎస్పీ తెలిపారు. ఎవరైనా కించపరిచేలా లేదా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం లేదా ఏవేని సమస్యలకు కారణమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి పండుగ పర్వ దినాల సందర్భంగా ముఖ్యంగా యువత ఆదర్శంగా ఉండాలన్నారు. ద్విచక్ర వాహనాలపై వేగంగా, సైలెన్సర్లు తొల గించి పెద్ద శబ్దాలు చేసుకుంటూ వెళ్ళరాదన్నారు. ఎదుటి వారిని ఇబ్బంది కలిగించవద్దని, మహిళల పట్ల మర్యాదగా ఉండాలని తెలిపారు. ప్రార్థనా మందిరాల వద్ద రంగులు చల్లవద్దు అన్నారు. పండుగ వేళ ఎవరైనా గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేదింపులకు గురిచేసిన కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని ఎస్పీ దామోదర్ విజ్ఞప్తి చేశారు.

## యువ రచయితలుగా మారిన కమలా విద్యార్థులు




- పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్న సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్

అగ్ని న్యూస్, మార్కాపురం (మార్చి 13): స్థానిక కమలా హైస్కూలు (సి.బి.ఎస్.ఇ), లో 8వ తరగతి విద్యార్థులు వివిధ అంశాల మీద 35 పుస్తకాలు రచించడం జరిగింది. గురు వారం వారి యొక్క ప్రతిభను గుర్తించి "పుస్తక ఆవిష్కరణ" కార్యమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినా గ్ హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో జ్యోతి ప్రజ్వలన గావించి, తదనంతరం విద్యార్థుల నుద్దేశించి ఆయన మాట్లాడుతూ పుస్తకాలు రచించడం అనేది అంత సులువై న విషయం కాదని, కమలా హైస్కూలు విద్యార్థులు పుస్తకాలు రచించడం చూసి ఆశ్చ ర్యం వ్యక్తం చేసారు.. విద్యార్థుల యొక్క ప్రతిభను ప్రసంసిస్తూ, ఈ పుస్తకాలు రచించ డంలో సహకరించిన వారి ఉపాధ్యాయులను, యాజమాన్యాన్ని అభినందించారు. సి.బి. ఎస్.ఇ పాఠశాలలో మాత్రమే ఇటువంటి పాఠ్య ప్రణాళిక, విద్యా ప్రమాణాలు ఉంటాయి అని వెల్లడించారు. విద్యార్థులు రచించిన

2లో

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణి చేసిన ఎరిక్షన్ బాబు



- 26 మందికి రు. 42 లక్షల చెక్కులు పంపిణి

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(మార్చి 13): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గురువారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్బంగా నియోజకవర్గం లోని 26 మందికి మొత్తం రూ.42,12,564/- ల చెక్కులను ఎరిక్షన్ బాబు అంద జేశారు. ఈ సందర్బంగా చెక్కులు అందుకున్నవారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఎరిక్షన్ బాబు కి ధన్య వాదములు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కవయిత్రి మొల్ల విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే సతీమణి వసంతమ్మ

మొదటి పేజి తరువాయి



మార్కాపురం : 16వ శతాబ్దపు ప్రముఖ కవయిత్రి “మొల్ల రామాయణం “ను రచించిన మొల్లమాంబ గారి నూతన విగ్రహం శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.మార్కాపురం పట్టణంలోని తర్లుపాడు రోడ్ లో గల హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ ఎదుట ఏర్పాటు చేయగా, ఆ నూతన విగ్రహాన్ని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి సతీమణి కందుల వసంతమ్మ ప్రారంభించి, విగ్రహాన్ని ఆవిష్కరించారు. గురువారం ఉదయం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ టు అంజమ్మ శ్రీనివాస్, కుమ్మరి మోహన్, సాయి తేజ,హనుమంతరావు, శ్రీను, రంగయ్య, బాలయ్య, జి. హరి, బి.నారాయణ, భవాని,మహిళా సమైక్య అధ్యక్షురాలు రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యువ రచయితలుగా మారిన కమలా విద్యార్థులు

మొదటి పేజి తరువాయి

ఈ పుస్తకాలు అమెజాన్ లో కొనుగోలు చేయుటకు సౌలభ్యం కలదని పాఠశాల ప్రిన్సపల్ డా.స్వరూప్ రంజన్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పి. పవన్ కుమార్, అకడమిక్ డైరెక్టర్ .పి. సింధుజ పాల్గొని విర్దార్థులను అభినందించారు.




## ప్లాస్టిక్ భూతాన్ని తరిమి భూమిని కాపాడుదాం




అగ్ని న్యూస్,మార్కాపురం(మార్చి 13): ప్లాస్టిక్ భూతాన్ని తరిమి భూమిని కాపాడుకుందాం అని మున్సిపల్ హైస్కూల్ హెడ్మాస్టర్ రవికుమార్ తెలిపారు.మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛదివాస్ కార్యక్రమంలో భాగంగా ప్రతి మూడవ శనివారము స్వచ్ఛతకు సంబంధించి కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఈనెల మూడవ శనివారము సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధము వాటి వల్ల కలిగే అనర్థాలు,దీనిలో భాగంగా 13 వ వార్డు ఏడవ సచివాలయం పరిధిలో గల మున్సిపల్ హై స్కూల్ నందు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. సింగిల్ యూస్ ప్లాస్టిక్ స్ట్రాలు,పాలిథిన్ కవర్లు, ఇయర్ బడ్స్, ప్లాస్టిక్ స్పూన్లు, ఫోర్కులు, డిస్పోజల్ గ్లాసులు మొదలైన వాటిని ప్రదర్శిస్తూ వాటిని నిత్య జీవితంలో ఉపయోగించడం వలన కలుగు అనర్థాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. 120 మైక్రాన్లకన్నా తక్కువ మందం గల ప్లాస్టిక్ ను సింగిల్ యూస్ ప్లాస్టిక్ అంటారని వాటిలో వేడి పదార్థాలను ఉపయోగించడం వలన వాటిలో ఉన్న అణువులు శరీరంలోకి వెళ్లి క్యాన్సర్ కారకాలుగా మారుతాయని, అదేవిధంగా విచ్చలవిడిగా పాలిథిన్ కవర్లను రోడ్లపై వేయడం వల్ల మూగజీవాలు ఆవులు గేదెలు మొదలైనవి తినుట వల్ల వాటి శరీరంలో పేరుకుపోయి జీర్ణ సంబంధ అనారోగ్యాలు కలుగుతాయని తెలిపారు. అదేవిధంగా ఇవి భూమిలో కలిసిపోక పోవడం వల్ల మీథేన్ కార్బన్డయాక్సైడ్ మొదలైన వాయువులు విడుదలై గ్రీన్ హౌస్ ఎఫెక్ట్, గ్లోబల్ వార్మింగ్ ను కలగజేసి భూమిని వేడెక్కించేలా చేస్తాయని తద్వారా భూ, నీటి కాలుష్యం జరుగుతుందని నీటి కొరత ఏర్పడుతుందని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ స్థానంలో 120 మైక్రాన్ల కన్నా మందంగా గల కవర్లను గాని లేదా గుడ్డ సంచులను గాని లేదా మొక్కజొన్న లేదా జూటుతో తయారైనటువంటి బ్యాగులను గాని ఉపయోగించాలని తద్వారా పర్యావరణాన్ని, ప్రకృతిని కాపాడుకోవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో శానిటరీ సెక్రటరీలు భాస్కర్,సురేష్,వెంకటేశ్వర్లు, ప్రియమణి,రిజ్వానా, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ ను సందర్శించిన బిజెపి నాయకులు




అగ్ని న్యూస్,మార్కాపురం(మార్చి 13): తర్లుపాడు రోడ్డులో గల అన్న క్యాంటీన్ ను గురువారం బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ పి.వి. కృష్ణారావు,వారి బృందంతో కలిసి సందర్శించి అక్కడ ప్రజలకు అందిస్తున్న భోజనం పరిశీలించారు. పి.వీ కృష్ణారావు, అన్న క్యాంటీన్లో భోజనం చేస్తూ అక్కడ ఉన్న సిబ్బందిని అడిగి అక్కడ ఉన్న అవసరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. వాటిలో ప్రజలు తినటానికి భోజనం టేబుల్స్, చిన్నపిల్లల టేబుల్స్, ఇన్వర్టర్, మంచినీటి కొరకు పది వాటర్ బబుల్స్ అవసరమని తెలుసుకోవడం జరిగింది. వీటన్నిటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వెంటనే ఏర్పాటు చేస్తామని బిజెపి ఇన్చార్జి పి వి కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాదర్తి ఆంజనేయులు,మద్దెలలక్ష్మి,శివప్రసాద్, జి.సతీష్, ఎం. రామకృష్ణ,కే. వెంకట్, సుబ్బారావు,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణ నరసింహారెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అన్నా



అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 13): పట్టణంలోని 30 వ బ్లాక్ నందు కర్ణ నరసింహారెడ్డి శస్త్ర చికిత్స చేయించుకుని వారి స్వగృహం లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయ కర్త అన్నా రాంబాబు, నరసింహారెడ్డి స్వగృహానికి వెళ్లి పరామర్శించి డాక్టర్ లు తెలిపిన సూచనలు తీసుకోవాలి అని సూచించారు. అన్నావెంట పార్టీ నాయకులు దాసరి వెంకటేశ్వర్లు, పత్తి కృష్ణ తదితరులు ఉన్నారు.

## జడ్ పి బాలుర ఉన్నత పాఠశాలలో భారత్ స్కౌట్స్ విభాగం ప్రారంభం



అగ్నిన్యూస్,మార్కాపురం(మార్చి13): ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా లో బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ లో భాగంగా పాఠశాల స్కౌట్స్ ట్రూప్ చంద్రయాన్ స్కౌట్స్ ట్రూప్ నందు విద్యార్థులను దీక్షా ప్రమాణం చేసి ప్రవేశ్ ఆహ్వానం పలికారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో.. విద్యార్థుల తలపై బెరెట్ క్యాప్, మెడలో స్కార్ఫ్ ధరింప చేశారు. ఆ తర్వాత విద్యార్థులలో దేశభక్తి సేవాగుణం పెంపొందించుకొని దేశానికి, పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. స్కౌట్ మాస్టర్ సయ్యద్ సమీఉల్లా బాష విద్యార్థులకు స్కౌట్ యొక్క నియమాల గురించి స్కౌట్ యొక్క సర్టిఫికెట్ కోర్సుల గురించి విద్యాపరంగా ,ఉద్యోగ పరంగా ప్రయోజనాల గురించి వివరంగా తెలియపరిచారు. విద్యార్థులు యూనిఫామ్ ధరించి స్కౌట్స్ ప్రతిజ్ఞ, స్కౌట్స్ గీతం, స్కౌట్స్ జెండా గీతం ,ఆలపించి తమ జాతీయ భావాన్ని వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

## ఎస్సీ, ఎస్టీ బీసీ లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం

### - కలెక్టర్ తమీమ్ అన్సారియ







(అగ్ని ప్రతినిధి, ఒంగోలు)

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి, ఎస్టి, బిసి లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి ఆర్థిక తోడ్పాటు కల్పిస్తూ అదనపు సాయంగా రూ. 50 వేల నుండి ఒక లక్ష రూపాయలు మంజూరు చేస్తున్న నేపథ్యంలో, క్షేత్ర స్థాయిలో గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఈ విషయమై అవగాహన కల్పిస్తూ త్వరగా ఇల్లు నిర్మించుకునేలా దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలసి, గృహ నిర్మాణాల పురోగతి, స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం అమలు, ఐజిఓటి కర్మయోగి వెబ్ పోర్టల్ నిర్వహణ తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, మునిసిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ,స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా, జిల్లాలో 2029 నాటికి "అందరికీ గృహనిర్మాణం" అనే లక్ష్యాన్ని సాధించేందుకు, అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలను పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీలు, బీసీ లబ్ధిదారులకు రూ.50 వేలు, ఎస్టీ లబ్ధిదారులకు 75 వేలు, పీవీటీజీ లబ్ధిదారులకు లక్ష రూపాయలు అదనపు ఆర్థిక సహాయం అందిస్తోందని, క్షేత్ర స్థాయిలో గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఈ విషయమై గృహ నిర్మాణ లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ త్వరగా ఇల్లు నిర్మించుకునేలా దృష్టి సారించాలని మండల ప్రత్యేక అధికారులను, ఎంపిడిఓ లను ఆదేశించారు. ఈ నెల 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డ్ ఎమెనిటీస్ సెక్రటరీలు అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుని ఇంటిని తనిఖీ చేసి లబ్ధిదారులకు అవగాహన కల్పించి ఇంటి యొక్క ఫోటోను క్యాప్చర్ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. గృహ నిర్మాణ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గ్రామ, వార్డు ఎమెనిటిస్ సహాయకులు,ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా సమన్వయం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ విషయమై ప్రజాప్రతినిధులకు తెలియచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మే నెలాఖరు నాటికి జిల్లాలో లక్ష్యం మేరకు 8,839 గృహాలు పూర్తి చేయాలని, ఎంపీడీఓలు, హౌసింగ్ ఏఈలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని లక్ష్యం మేరకు ఇళ్ళ నిర్మాణాలు పూర్తీ అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 15న మూడవ శనివారం చేపట్టే స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను జిల్లాలో పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఒక్కొక్క నెల ఒక్కొక్క అంశంతో ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తోందని.. ఇందులో భాగంగా ఈనెల ప్లాస్టిక్ వాడకం తగ్గించే పద్ధతులపై ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. అదే సమయంలో క్లాత్ సంచులు, జూట్ బ్యాగ్ ల వినియోగం పెరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములు చేయాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ, పరిశుభ్రత, స్థిరమైన పద్ధతుల పాటింపు అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు జారీ చేశారు.ప్రభుత్వ ఉద్యోగులకు సంస్థాగత నిర్మాణం, నైపుణ్యాల అభివృద్ధిపై ప్రత్యేక శిక్షణలు ఇచ్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐ జి ఓ టి కర్మయోగి వెబ్ పోర్టల్ కు రాష్ట్ర ప్రభుత్వం అనుసంధానమైందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో సిఎఫ్ఎంఎస్ఐడి ఉన్న ప్రతి ఉద్యోగికి శిక్షణ ఇవ్వడమే దీని ప్రధాన ఉద్దేశ్యమని, ప్రతి ఉద్యోగి ఈ ప్రక్రియ ద్వారా విధిగా శిక్షణ పొందాల్సి ఉందన్నారు. హార్ట్ ఇన్ గవర్నెన్స్, కోడ్ ఆఫ్ కాండాక్ట్ ఫర్ గవర్నమెంట్ ఎంప్లాయిస్, ఓరియంటేషన్ మాడ్యూల్ ఆన్ మిషన్ లైఫ్ అనే మూడు డిజిటల్ శిక్షణలనే ఉద్యోగి పనితీరును ప్రామాణికంగా చేసుకుంటుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు విధులు నిర్వహించినంత కాలం ఈ మూడు శిక్షణల ఆధారంగానే సంస్థాగత నిర్మాణం జరుగుతుందన్నారు. ఒక్కొక్క శిక్షణ కేవలం 18 నిమిషాలు మాత్రమే ఉంటుందని చెప్పారు. శిక్షణ తదుపరి ఆన్ లైన్ లో వచ్చే ప్రశ్నావళికి సరైన సమాధానాలు ఇవ్వాల్సి ఉందన్నారు. ఉద్యోగుల నైపుణ్యాలకు మెరుగులు పెట్టడానికే 856 శిక్షణ కోర్సులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఉద్యోగులంతా సద్వినియోగం చేసుకునేలా అధికారులు క్షేత్రస్థాయిలో శిక్షణలు ఇవ్వాల్సి ఉందన్నారు. సమీకృత ఆన్ లైన్ డిజిటల్ శిక్షణలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

ఈ సమీక్షా సమావేశంలో జడ్పి సిఈఓ చిరంజీవి, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, జిల్లా పరిశ్రమల శాఖాధికారి శ్రీనివాస రావు, డిపిఓ వెంకటనాయుడు, డ్వామా పిడి జోసఫ్ కుమార్, సిపిఓ వేంకటేశ్వర రావు, వ్యవసాయ శాఖ జెడి శ్రీనివాస రావు, డిడి సోషల్ వెల్ఫేర్ లక్ష్మా నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొనగా, క్షేత్ర స్థాయి నుండి మునిసిపల్ కమీషనర్లు, డివిఎల్.డి.ఓ లు, ఎంపిడిఓ లు, ఈఓ పిఆర్డీలు, ఎపిఓ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్లు పంచాయతీ అభివృద్ధి కి సహకరించాలి



### - కొమరోలు పంచాయతీ ఈఓ బ్రహ్మయ్య

అగ్ని న్యూస్,కొమరోలు (మార్చి 13): మండలం లోని కొమరోలు పంచాయతీ పరిధిలో ఇంటి పన్నుకు సంబంధించి బకాయిలు ఉన్న ఆర్మీ జవాన్లు వాటిని 2024-25 సంవత్సరానికి ఇప్పుడు చెల్లిస్తే 2025- 26 వ సంవత్సరం నుండి ఇంటి పన్ను రద్దు చేస్తున్నట్లుగా పంచాయతీ కార్యాలయంలో ధృవీకరణ పత్రాన్ని వెంటనే అందజేస్తామని పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దేవరశెట్టి బ్రహ్మయ్య తెలిపారు. కావున ఆర్మీ జవాన్లు ఈ విషయాన్ని గ్రహించి ఇంటి పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధి కి సహకరించాలని కోరారు.

### మత సామరస్యం పాటిస్తూ సంతోషకర వాతావరణంలో

## హోలి పండగ జరుపుకుందాం




### - సర్కిల్ ఇన్స్పెక్టర్ పి సుబ్బారావు

అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 13): మత సామరస్యం పాటిస్తూ సంతోషకర వాతావరణంలో హోలి పండగ జరుపు కోవాలని మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి సుబ్బారావు కోరారు. పట్టణ ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. హోలి పండగ రోజు ఎదుటి వారి మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించొద్దని, ఇబ్బంది కలిగించవద్దు. మహిళల పట్ల మర్యాదగా ఉండాలని సూచించారు.ప్రధాన కూడలి, కాలనీలు, రహదారులపై సిసి కెమెరాలు ఉండటంతో పాటు డ్రోన్లు వినియోగిస్తున్నామని ఎవరైనా హద్దు దాటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం లేదా ఏవేని సమస్యలకు కారణమైతే అట్టి వారి పైన చట్టపరమైన, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా, ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించకుండా, ఇతరులకి ఇబ్బంది కలిగించకుండా పండుగ జరుపుకోవాలన్నారు. సంప్రదాయ పండుగలు ఏవైనా ప్రజలు కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని సిఐ సుబ్బారావు కోరారు.

## ఓటర్ లిస్టులు.. పోలింగ్ కేంద్రాల పైన సమీక్ష నిర్వహించిన ఆర్డీవో లక్ష్మి ప్రసన్న



(అగ్ని ప్రతినిధి, ఒంగోలు)

స్థానిక ఆర్డీవో కార్యాలయం లో ఒంగోలు నియోజకవర్గం కు సంబంధించిన పొలిటికల్ పార్టీల నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశం లో ఒంగోలు ఆర్డీవో లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ వారు ఆదేశాల ప్రకారం మీటింగ్ పెట్టటం జరిగిందని, పోలింగ్ బూతుల లో సమస్యలు, ఓటర్ లిస్టు లలో తప్పులు సరిచేయడం,పోలింగ్ బూతు లలో సౌకర్యాలు, కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు,పొలిటికల్ పార్టీలు బి ఎల్ ఓ ల ను ఏర్పాటు చేసుకోవాలని కోరారు.సలహాలు సూచనలను పార్టీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో ఆర్డీవో ఆఫీస్ ఏవో కృష్ణారావు, ఒంగోలు మునిసిపల్ అసిస్టెంట్ కమీషనర్ కొండయ్య,కొత్తపట్నం తహసిల్దార్ మధుసూదన్ రావు, ఒంగోలు డీటీ సలోమి, వైసీపీ నేత దామరాజు క్రాంతికుమార్, టీడీపీ నేత స్వరూప్, కాంగ్రెస్ నేత రసూల్, సిపిఎం నేత రమేష్, బీజేపీ నాయకులు బసినేపల్లి రాజశేఖర్,రాయపాటి అజయ్ కుమార్ పాల్గొన్నారు.




## తక్కువ సమయంలో పోగొట్టుకున్న నగదు అందచేసిన పోలీసులు

### - సిసి కెమెరా ల నిఘా తోనే..

అగ్ని న్యూస్, మార్కాపురం (మార్చి 13): తక్కువ సమయం లోనే సిసి కెమెరాల ద్వారా పోగొట్టుకున్న నగదు, బంగారు ఆభరణాలను మార్కాపురం పోలీసులు బాధితునికి అందచేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. దోర్నాల మండలం లోని రామచంద్ర కోట గ్రామానికి చెందిన వెన్నా కాశి రెడ్డి (తండ్రి కాశి రెడ్డి) ,అతని భార్య ధనలక్ష్మి వారి స్వగ్రామమైన రామచంద్ర కోట నుండి మార్కాపురం పట్టణం లోని అరవింద స్కూల్ వద్ద ఉంటున్న ఆమె అక్క కుమారి వద్దకు ఈనెల 12 న మధ్యాహ్నం సమయంలో వచ్చి, అదే రోజు రాత్రి సుమారు 7.45 గంటల సమయంలో పిర్యాది,అతని భార్య ఇద్దరూ కలిసి వారి మోటార్ సైకిల్ పై వారి స్వగ్రామానికి తిరుగు ప్రయాణమై, అరవింద స్కూల్ వద్ద నుండి తూర్పు వీధి మీదుగా కమలా వెడ్డింగ్ మాల్ వద్దకు వెళ్లేసరికి, వారితో పాటు వారు తెచ్చుకున్న బంగారు ఆభరణాలు బంగారు నల్ల పూసల దండ ఒకటి సుమారు 1 1/2తులం, బంగారు చైన్ సుమారు ఒకటి సుమారు 2 1/2 తులాలు మరియు 1,61,500/- నగదు కలిగిన బ్యాగు దారి మధ్యలో ఎక్కడో పడిపోయినట్లు గుర్తించి, వెంటనే వాటి గురించి చుట్టు పక్కల అంతా వెతికిననూ కనిపించక పోగా,ఫిర్యాది వెంటనే మార్కాపురం పట్టణ పోలీస్ స్టేషన్ కు వచ్చి సదరు ఘటన పై తగు చర్య నిమిత్తం రిపోర్ట్ ఇచ్చినాడు. వెంటనే మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి సుబ్బారావు ఆదేశాల మేరకు మార్కాపురం పట్టణ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం.సైదు బాబు మరియు డాక్టర్ ఎం. రాజ మోహన్ రావు లు వారి సిబ్బందితో సదరు తూర్పు వీధి లోని వాగ్దేవి జూనియర్ కాలేజీ వారిచే వారి కాలేజీ ఎదురుగా ఏర్పాటు చేయించిన సి సి కెమెరా లను పరిశీలించి చూడగా, సదరు ఫిర్యాది మోటార్ సైకిల్ పై వెళ్తుండగా వారి బ్యాగు జారి క్రింద పడగా, వెంటనే అటు వైపుగా వెళ్తున్న తూర్పు వీధి కి చెందిన లలితా కుమారి అనే మహిళ సదరు బ్యాగు ను తీసుకున్నట్లుగా గుర్తించి, సదరు మహిళ యొక్క ఇంటిని గుర్తించి సదరు మహిళ వద్ద నుండి ఫిర్యాది పోగొట్టుకున్న బ్యాగు మరియు అందు లోని బంగారు ఆభరణాలు మరియు నగదు ను చూడగా అవి అన్ని అలాగే ఉన్నవి. వెంటనే మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. సుబ్బారావు ఫిర్యాదికి వారు పోగొట్టుకున్న నగదు మరియు బంగారు ఆభరణాలను అప్పగించడం జరిగింది. ఈ మధ్య కాలంలో శ్రీ ప్రకాశం జిల్లా గౌరవ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, AR దామోదర్, IPC గారు మరియు మార్కాపురం పోలీస్ వారు ఇచ్చిన అవగాహన కార్యక్రమాలలో భాగంగా వాగ్దేవి జూనియర్ కాలేజి వాళ్ళు వారి కాలేజి కి ఎదురుగా సి సి కెమెరా లను ఏర్పాటు చేయడం ద్వారా ఫిర్యాది పోగొట్టుకున్న బ్యాగు ను కొద్ది గంటలలోనే స్వాధీనం చేసుకొని ఫిర్యాదికి అప్పచెప్పడం జరిగింది.

## భూ అక్రమాల కేసులు వేగవంతంగా విచారణ చేయాలి



### - అధికారులకు కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశం

(అగ్ని ప్రతినిధి, ఒంగోలు)

భూ అక్రమాలపై నమోదైన కేసుల విచారణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్లో జిల్లా కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టరు ఆర్.గోపాలకృష్ణ, అడిషనల్ ఎస్పి నాగేశ్వర రావు లతో కలసి భూ అక్రమాలపై నమోదైన కేసుల విచారణ పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ అక్రమాలపై నమోదైన కేసుల విచారణ వేగవంతం చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. కేసులకు సంబంధించి అవసరమైన డాక్యుమెంట్స్ ను సంబంధిత రెవెన్యూ, మునిసిపల్, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు సత్వరమే విచారణ అధికారులకు అందించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా రిజిస్ట్రార్ ఏ. బాలంజనేయులు, ఒంగోలు ఆర్డీఓ లక్ష్మి ప్రసన్న, ఒంగోలు డిఎస్పి ఆర్.శ్రీనివాస రావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర రావు, పలువురు సిఐ లు, తహసీల్దార్ వాసు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రాజకీయ పక్షాల నాయకులతో సబ్ కలెక్టర్ సమావేశం



అగ్ని న్యూస్, మార్కాపురం (మార్చి 13):మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలోసబ్ కలెక్టర్ త్రివినాగ్ గురువారం రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో స్పెషల్ సమ్మరీ రివిజన్ (ఎస్ఎస్ఆర్- 2025) షెడ్యూల్ మేరకు ఆరోగ్యకరమైన ఓటర్ల జాబితా తయారు చేయుటకు గురించి సమావేశంలోచర్చించారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు తాళ్ళపల్లి సత్యనారాయణ, వైకాపా నాయకులు పత్తి రవిచంద్ర,బీజేపీ నాయకులు కృష్ణారావు,మార్కాపురం తహసిల్దార్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



# వెలుగొండ ఆలయానికి పెడస్టల్ ఫ్యాన్ బహుకరణ



అగ్ని న్యూస్,కొనకనమిట్ల (మార్చి 13): మండలం లోని గార్లదిన్నె కొండల్లో వెలసిన శ్రీ వెలుగొండ వెంకటేశ్వర స్వామి ఆలయం లో భక్తుల సౌకర్యార్థం పెడస్టల్ ఫ్యాన్ ని ఏర్పాటు చేశారు. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం వేసవిని దృష్టి లో వుంచు కుని లక్ష్మక్కపల్లి ఎంపిపి స్కూల్ ప్రధానోపాధ్యాయుడు, వెలుగొండ ఆర్యవైశ్య సత్రం అధ్యక్షులు కశ్శెట్టి జగన్ బాబు 12,000 రూపాయలు విలువగల పెడస్టల్ ఫ్యాన్ ని బహుకరించారు.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)